విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   గురువారం 12 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## తెలుగు రాష్ట్రాలకు

## కేంద్ర ప్రభుత్వం తీపి కబురు




**మన వార్త** తెలుగు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. తెలంగాణాలో నాలుగు కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు..ఆంధ్రప్రదేశ్‌లో రెండు కొత్త ప్రభుత్వ కాలేజీలకు అనుమతిచ్చింది. ఈ మేరకు మంగళవారం రాత్రి కేంద్ర ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణాలోని యాదాద్రి భువనగిరి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్‌లోని మెడికల్ కాలేజీలకు కేంద్ర అనుమతి ఇచ్చింది. ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నాలుగు కాలేజీల్లో 2024- 25 సంవత్సరానికి గాను ఎంబీబీఎస్ కోర్సుల్లో అడ్మిషన్లు కూడా చేసుకోవచ్చని చెప్పింది. వాస్తవానికి.. కొత్తగా ఎనిమిది మెడికల్ కాలేజీల అనుమతుల కోసం చాలా కాలంగా తెలంగాణా ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అయితే.. 8 వైద్య కాలేజీల అనుమతికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ నో చెప్పింది. ఆ తర్వాత.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. కొత్త మెడికల్ కాలేజీల అనుమతి కోసం కొంత కాలంగా రేవంత్ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. అయితే.. ఎనిమిది కాలేజీలకు అనుమతి కావాలని ప్రయత్నించినప్పటికీ.. నాలుగింటికి మాత్రమే కేంద్రం అనుమతిచ్చింది. దీంతో రాష్ట్రంలో వైద్య విద్య మరింత మందికి చేరువ కానుందని చెప్పుకోవచ్చు.ఇక ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. కడప, పాడేరులో ప్రభుత్వ వైద్య కళాశాలలకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇందుకు సంబంధించి తెలంగాణ కాలేజీలతో పాటుగానే ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వాస్తవానికి.. గతేడాది జూన్‌లోనే ఐదు కొత్త మెడికల్ కాలేజీలను మంజూరు చేసింది మోదీ సర్కార్. గతేడాది దేశవ్యాప్తంగా కొత్తగా మరో 50 మెడికల్ ఏర్పాటునకు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కొత్త కాలేజీలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. ఫలితంగా మెడికల్ సీట్లు భారీగానే పెరిగాయి. నాడు.. ఏపీలోని మచిలీపట్నం, నంద్యాల, రాజమండ్రి, ఏలూరు, విజయనగరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ఏర్పాటు అయ్యాయి. ఇదంతా వైసీపీ హయాంలో జరిగినది కాగా.. మరో రెండు కాలేజీలు కావాలని కూటమి ప్రభుత్వం కోరడంతో తాజాగా రెండు కాలేజీలకు కేంద్ర ఆరోగ్య శాఖ ఓకే చెప్పింది. సో.. ఇకపై రాష్ట్ర విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పనిలేకుండా మన రాష్ట్రంలోనే వైద్య విద్యను అభ్యసించే అవకాశం దొరికిందన్న మాట. దీంతో తెలుగు రాష్ట్రాల్లోని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడెమీలో సబ్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్



**మన వార్త** తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడెమీలో సబ్ ఇన్స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.మొత్తం 547 మంది సబ్ ఇన్స్పెక్టర్లు తమ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని పరేడ్‌లో పాల్గొన్నారు.అత్యధికంగా మహిళ ఎస్ఐలు...పోలీస్ అకాడమీ నుండి 547 మంది ఎస్ఐలు పాస్ అవుతున్నారు. వీరిలో మహిళా సబ్ ఇన్స్పెక్టర్లు 145 మంది. పురుష సబ్ ఇన్స్పెక్టర్లు- 402 మంది. ఈ మొత్తం 547 మంది సబ్ ఇన్స్పెక్టర్లలో 401 మంది సివిల్ సబ్ ఇన్స్పెక్టర్లుగా ఉన్నారు. ఏ ఆర్ఎస్ఐలు గా 71 మంది, టీజీఎస్పీ (%=హా×%)లు 29 మంది, ఐటీసీ ఎస్ఐలు 22 మంది ఎస్ఐలు ఉన్నారు.ఎక్కువ మంది ఎస్ఐలు చదివింది ఇదే..547 మంది ఎస్ఐలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్స్ ఉన్నారు. దాదాపు 472 మంది గ్రాడ్యుయేట్ లు ఉండగా , పోస్ట్ గ్రాడ్యుయేట్స్ లు 75 మంది ఉన్నారు. ఈ 547 మంది సబ్ ఇన్స్పెక్టర్లలో 248 మంది బిటెక్ విద్యార్హత కలిగి ఉన్నారు. 221 మంది డిగ్రీ వరకు చదువుకున్నారు. 26 మంది ఎంటెక్ పూర్తి చేయగా, 18 మంది ఎంబీఏ చదువుకున్నారు. ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌కు పరేడ్ కమాండర్‌గా మహిళా సబ్ ఇన్స్పెక్టర్ పల్లి భాగ్యశ్రీ నేతృత్వం వహించారు. పరేడ్ 26 నుండి 30 సంవత్సరాల వయసు గల అభ్యర్థులు అత్యధికంగా ఉన్నారు. వీరిలో మొత్తం 283 మంది 26 నుండి 30 ఏళ్ల వయసు వారు ఉండగా, 25 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు 182 మంది ఉన్నారు. 58 మంది ఎస్ఐలు 31-35 వయసు వారు ఉండగా, 24 మంది 36-42 ఏళ్ల వయసు వారు ఉన్నారు.

## వరద బాధితులకు

### తెలంగాణ పోలీసులు భారీ విరాళం




**మన వార్త** తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో భారీ వరదలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో పంట నష్టం, ప్రాణ నష్టం, ఎంతో మంది నిరాశ్రయులు అయ్యారు.ప్రభుత్వం పిలుపు మేరకు వరద బాధితుల సహాయార్థం ప్రముఖులు, సెలబ్రిటీలు, నేతలు, ప్రజలు భారీగా సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు అందిస్తున్నారు.ఈ క్రమంలోనే వరద బాధితుల కోసం తెలంగాణ పోలీసులు ఒక రోజు జీతాన్ని విరాళంగా ఇచ్చారు. తెలంగాణ పోలీసుల తరపున ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.11,06,83,571ల విరాళం అందించారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో ఎస్సై పాసింగ్ పరేడ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డికి డీజీపీ జితేందర్ చెక్‌ను అందజేశారు.

## వరుస రైలు ప్రమాద ఘటనలు



**మన వార్త** దేశంలో వరుస రైలు ప్రమాద ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.గత కొన్ని రోజులుగా నిత్యం ఏదో ఒక రాష్ట్రంలో ప్రమాదాలకు కుట్ర జరుగుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో రైలు పట్టాలపై సిలిండర్ పెట్టి రైలును పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించారు. ఈ ఘటన మరవక ముందే ఇవాళ మరో ఘటన చోటు చేసుకుంది.అయితే రాజస్థాన్లోని అజ్మీర్లో రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్టు తెలిసింది. ఫూలేరా-అహ్మదాబాద్ రూట్లో రైల్వే ట్రాక్పై సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెను ఉంచారు. రైలు దాన్ని ఢ కొట్టి ముందుకు దూసుకెళ్లింది. అయితే అదష్టవశాత్తూ ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. ఈ క్రమంలో వరుస రైలు ప్రమాదాలపై భారతీయ రైల్వే తాజాగా స్పందించింది. ఆగస్టు నుంచి ఈ నెల 8వ తేదీ వరకూ 18 ఘటనలు చోటు చేసుకున్నట్టు తెలిపింది.ఈ ఘటనల్లో 15 ప్రమాదాలు ఆగస్టులో జరగ్గా.. మరో మూడు సెప్టెంబర్ నెలలో జరిగినట్టు వివరించింది. రైలు ట్రాక్లపై వివిధ రకాల వస్తువులను అధికారులు గుర్తించినట్టు తెలిపింది. వీటిలో ఎల్పీజీ సిలిండర్లు, సైకిళ్లు, ట్రాక్టర్లు, ఇనుప రాడ్లు, సిమెంట్ దిమ్మెలు ఉన్నాయి. ఇలాంటి ఘటనలు ఎక్కువగా ఉత్తరప్రదేశ్లోనే వెలుగు చూసినట్టు తెలిపింది. ఆ తర్వాత పంజాబ్, జార?ండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ ప్రమాదాలు జరిగినట్టు వివరించింది. ఇక జూన్ 2023 నుంచి ఇప్పటి వరకూ ఈ తరహా ఘటనలు 24 జరిగినట్టు పేర్కొంది. తెలిపింది.ఏడు నెలలు..19 ఘటనలు.. నిర్లక్ష్యం వీడని మోడీ సర్కార్ ఈ ఏడాది జనవరి నుంచి జులై వరకూ ఏడు నెలల కాలంలో దేశంలో ఏకంగా 19 రైలు ప్రమాద ఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక్క జులైట్క నెలలోనే నాలుగు రైళ్లు పట్టాలు తప్పాయి. ఇలా వరుస ప్రమాదాలు జరుగుతున్నా కేంద్రంలోని మోడీ సర్కారు నిర్లక్ష్యం వీడటం లేదు. రైల్వే నుంచి ఏటా లక్షల కోట్ల ఆదాయం సమకూరుతున్నా ట్రాక్ల నిర్వహణకు ఏటికేడు నిధుల తగ్గింపుతో ప్రయాణికుల భద్రత గాలిలో దీపంలా తయారైంది.

## తెలంగాణలో కొత్త రైల్వే లైన్...!




**మన వార్త** కరీంనగర్ - హసన్‌పర్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు త్వరలోనే పట్టాలెక్కేలా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ సిద్ధమైనందున నిర్మాణ పనులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాజాగా కేంద్ర రైల్వే మంత్రిని కోరారు.ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన బండి సంజయ్.. ఈ మేరకు లేఖను అందజేశారు. కరీంనగర్ నుంచి ఉమ్మడి వరగంల్ జిల్లా హసన్‌పర్తి వరకు 61.8 కి.మీల మేర కొత్త రైల్వే లైన్ ప్రతిపాదించారు. రూ.1415 కోట్లు వ్యయంతో ఈ మేరకు ప్రతిపాదనలు రెడీ చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## పసిహృదయాన్ని గాయపరిచిన

### ముఖ్యమంత్రికి మనసు లేదు



మన వార్త మాదాపూర్‌లోని సున్నం చెరువులో గుడిసెలు వేసుకున్న వలస కూలీలపై రేవంత్ సర్కార్ ఉక్కుపాదం మోపిన సంగతి తెలిసిందే. రూపాయి రూపాయి పోగు చేసుకుని, కూడబెట్టుకున్న ఆ సొమ్ముతో కొనుగోలు చేసిన జాగాలపైకి బుల్డోజర్లను పంపి వారి జీవితాలను విధ్వంసం చేసిన విషయం విదితమే. అయితే గుడిసెల్లో నివాసముంటున్న ఓ చిన్నారి మాటలు అందరి హృదయాలను కలిచివేస్తున్నాయి. ఆ చిన్నారి మాటలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.అభంశుభం తెలియని చిన్నారిపైనా.. ఈ సీఎం ప్రతాపం చూపించడం అని కేటీఆర్ ప్రశ్నించారు. బుజ్జిబుజ్జి మాటలు విన్నైనా.. మీకు బాధనిపించలేదా..? పసిపాప కన్నీళ్లు చూసైనా.. సర్కారుకు కనికరం కలగలేదా..! అని అడిగారు. పేద పిల్లలు బుక్స్ తీసుకునే టైం కూడా ఇవ్వరా..? ఇళ్లపైకే కాదు.. పుస్తకాలపైకి బుల్డోజర్లు పంపుతారా..? అని నిలదీశారు. చిట్టితల్లి చేతులు జోడించి వేడుకున్నా వినిపించుకోరా..! వీళ్ల గూడు చెదరగొట్టిన సర్కార్‌కు పేదలపై ప్రేమలేదు. పసిహృదయాన్ని గాయపరిచిన ముఖ్యమంత్రికి మనసు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద గణపతి హోమం



**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుని మంటపం వద్ద బుధవారం రోజున పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి హోమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ గణపతి హోమంలో ఇరవై జంటలు పూజలో పాల్గొనడం జరిగింది. ఈ హోమం అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పరచడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు పాల్గొనడం జరిగింది.

## వరద బాధితులకు వంట సామాగ్రి, దుప్పట్లు పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11( మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవ లిమిటెడ్, పాల్వంచ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలలో భాగంగా నేడు ఖమ్మం వరద బాధితులకు వంట సామాగ్రి మరియు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నవ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మరియు యూనిట్ హెడ్ (తెలంగాణ ఆపరేషన్ ) రియర్ అడ్మిరల్ లింగంవెంకటశరత్బాబు వంట సామాగ్రి వాహనములను జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు మరియు వరదలకు ఖమ్మం పట్టణం మున్నేరు పరివాహక ప్రాంత ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని వారికి నవ లిమిటెడ్ యాజమాన్యం తనవంతుగా సహాయం చేయడానికి వంట సామాగ్రి మరియు దుప్పట్లు 1000 కుటుంబాలకు నేడు ఖమ్మం పట్టణంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ ఎం.జీ.ఎం ప్రసాద్, వై.వి. శ్రీనివాస్, ఎన్. సురేష్ చంద్ర, ఎం.రత్న కిషోర్, బి.రామారావు, ఆర్.పి. కిరణ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.శంకరయ్య, శ్రీకాంత్, ఎన్.ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్.ఎన్.సత్యనారాయణ, చీఫ్ లైసెన్ ఆఫీసర్ వి.ఖాదరేంద్రబాబు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరుల త్యాగం వెల కట్టలేనిది




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 11. (మన వార్త ప్రతినిధి )**
అటవీ అమరవీరుల త్యాగం వెల కట్టలేనిది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ కాంప్లెక్స్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, అటవీ అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి అమరులైన అటవీ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అడవులు ఉంటేనే మానవ జీవనానికి ఎలాంటి ముప్పు ఉండదని, ప్రకృతిని ప్రేమించడమే కాకుండా ఆరాధిస్తున్న అటవీ సిబ్బంది ఎంతో గొప్ప వారని, వారికి అడవితో గల సంబంధం విడదీయరానిదని ఆయన స్పష్టం చేశారు. మానవ మనుగడకు కీలకం గా ఉన్న మూడు వనరులను కాపాడుకోవాలని అవి జల జలవనరులు, అటవీ వనరులు మానవ వనరులని ఆయన అన్నారు . జల వనరుల రక్షణలో భాగంగా ఈమధ్యనే తెలంగాణ వ్యాప్తంగా నదులను, కుంటలను కాపాడే ప్రయత్నం ప్రజా ప్రభుత్వం చేస్తుందని, అలాగే గత కొన్ని సంవత్సరాలుగా అడవులు కూడా కుంచించుకు పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అడవులను నమ్మి బ్రతుకుతున్న జాతుల వారిని కూడా మనం రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అడవులకు నష్టం జరుగకుండా, అడవులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారికి ఇబ్బందులు లేకుండా మనం ప్రయత్నించాలని ఆయన చెప్పారు. అనంతరం ఫారెస్ట్ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ గారితో కలిసి మొక్కలు నాటారు. రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్త దాన శిభిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, అడిషనల్ ఎస్పీ రాములు, డిఎఫ్ఓ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మరియు అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2కోట్లు అందజేసిన ఖమ్మం ఎంపీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11(( మన వార్తా ప్రతినిధి )**
హైదరాబాద్ రేస్ క్లబ్ తరపున మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో కలిసి సీఎంకుచెక్కుహైదరాబాద్:ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు పలు ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర నష్ట%శీ%వాటిల్లగా.వారిని ఆదుకునేందుకు. ప్రభుత్వానికి తనవంతుగా చేయూత నిచ్చేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డిముందుకొచ్చారు. హైదరాబాద్ రేస్ క్లబ్ డైరెక్టర్ అయిన ఎంపీ మరో డైరెక్టర్ నరసింహా రెడ్డి తో వెళ్లి ముఖ్య మ%శీ%త్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిశారు. రేస్ క్లబ్ తరపున రూ. 2కోట్ల విరాళ చెక్కును ఇచ్చారు. వరద బాధితుల కోసం పెద్దమొత్తంలో అందజేయడం పట్ల సీఎం హర్షం వ్యక్త చేసి.. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సుభాష్ నగర్ లో పార్క్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 11. (మన వార్త ప్రతినిధి )**
మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన పార్క్ ను స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయంత్రం సమయంలో చిన్న పిల్లలకు ఆటవిడుపుగా ఉండేవిధంగా పార్కును రూపొందించి కాలనీ వాసులకు అందుబాటులో తీసుకురావడం జరిగింది అని ఆయన అన్నారు. అందరూ కూడా ఇంటి దగ్గర కనీసం ఒక్క చెట్టు నైనా పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తో కలిసి పార్క్ లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గోవింద్ కౌన్సిలర్, జాజి మొగ్గ నర్సింహులు, షేక్ ఉమర్, మోతిలాల్, సిరాజ్ ఖాద్రీ, సుధాకర్ రెడ్డి, మల్లు నర్సింహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో వినాయకుడు మండపం వద్ద మహిళలతో భక్తి పాటల పోటీ



**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుడి మండపం వద్ద బుధవారం రోజున మహిళలతో భక్తి పాటల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ భక్తి పాటలు గెలిచిన 10 మంది మహిళలకు గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. మరియు గణపతి వద్దకు మంగలి ఆరతితో వచ్చిన మహిళలకు ద్రా ద్వారా సుమంగళి షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో మహిళలకు చీరలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాలు మరియు ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పాల్గొనడం జరిగింది.



## పట్టణాలకు తరలిపోతున్న తెలంగాణ పల్లెటూర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11 (మన వార్తా ప్రతినిధి )**
పల్లెటూరు అంటేనే పచ్చని చెట్లు.. పచ్చని పొలాలు కనిపిస్తుంటాయి. వాటికితోడు పిల్ల, పెద్ద కాలువలు, కాలువ గట్లు కనిస్తాయి. పలురకాల తోటలు, చల్లటి పైరగాలి, పెద్ద పెద్ద పెంకుటిళ్లు ఇలా బాపుగారి బొమ్మలా గ్రామాలు పలకరిస్తుంటాయి.పల్లెలు అంటేనే సహజత్వానికి దగ్గరగా ఉంటాయి. మనుషుల మధ్య బంధాలూ అలానే ఉంటాయి. సాయం చేయడంలోనూ ఒకరకంటే ఒకరుముందుకువస్తుంటారనేదిచెప్పుకుంటుంటం. బంగారం పండించే రైతులకూ పల్లెలే అడ్డా.అలాంటి పల్లెటూరిలో ఉపాధి దొరికే మార్గం లేక ప్రజలు పట్నం బాటపడుతున్నారు. పట్నం వస్తే ఏదో ఒకటి చేసుకొని బతకవచ్చని పట్టణాలకు చేరుకుంటున్నారు. దీంతో గ్రామాల్లో జనాభా రోజురోజుకూ తగ్గుతోంది. తాజాగా.. కేంద్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించిన వివరాలను ఒకసారి పరిశీలిస్తే. మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. పల్లెల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.గ్రామాల్లోని ప్రజలు కొందరు ఉపాధి నిమిత్తం పట్టణాల బాట పడుతుండగా.మరికొందరు తమ పిల్లల చదువుల కోసం అంటూ వసల వెళ్తున్నారు. ఆ సంఖ్య ఒకప్పుడు వందల్లో ఉంటే ఇప్పుడు లక్షలకు చేరుకుంది. గ్రామాల్లో ఉండలేక.వీడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర వైద్యారోగ్య శాఖ 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా 2022-23'ని వెల్లడించింది.ఈ నివేదిక ప్రకారం.2011 నుంచి 23 మధ్య తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ జనాభా -7.84శాతం తగ్గింది. పట్టణ జనాభా 34.05 శాతం పెరిగిందని వెల్లడించింది. జూలై 1, 2023 నాటికి రాష్ట్ర జనాభా 3,81,35,000కి చేరిందని పేర్కొంది. జనసాంద్రత అంశంలోనూ చదరపు కిలోమీటర్ పరిధిలో దేశంలో ఢిల్లీ 14,491తో టాప్‌లో ఉండగా.తెలంగాణ 386తో 18వ స్థానంలో ఉందని వివరించింది. అదే పట్టణాలకు వచ్చే సరికి 4,885, గ్రామాలలో 210 ఉందని పేర్కొంది.

## జంతు జనన నియంత్రణ అదనపు గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 11. (మన వార్త ప్రతినిధి ):**
మహబూబ్ నగర్ పట్టణంలోని మౌలాలి గుట్ట లక్ష్మీ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన అదనపు జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి కౌన్సిలర్లు మోతిలాల్, ఖాజా పాషా, తిరుమల వెంకటేష్, జాజిమొగ్గ నర్సింహులు , పాపారాయుడు, ఫ్యాషన్, ఇసామోది, ఉమర్, మునీర్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, ఇమ్మడి పురుషోత్తం, సాదుల్లా, మున్సిపల్ ఎఎస్ఓ సలీం, వార్డు ఆఫీసర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎర్రశేఖర్



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 11. ( మన వార్త ప్రతినిధి) :**
మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలో న్యూ గంజ్ నీలకంఠ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో ఉన్న వీర హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడిని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అన్నదానం చేసిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్.

## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పద్మశాలి ప్రతినిధులు మరియు చేనేత కార్మికులు



**కమలాపూర్ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి)**
కమలాపూర్ మండల కేంద్రంలో నేత కార్మికులు నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ నేత కార్మికుల అభివృద్ధి కోసం పెద్దపీట వేయాలని అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల నేత కార్మికుల రుణమాఫీ, నేత కార్మికుల త్రిఫ్ట్ సహాయ చెక్కుల పంపిణీ, హ్యాండ్లూమ్ టెక్నాలజీ క్యాంపస్ కు శ్రీకారం చుట్టిన శుభ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత ప్యాకేజీ యూనిట్ ఆవరణలో బుధవారం చేనేత కార్మికులు సంబరాలు చేపట్టారు. అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్మికులు జై మార్కండేయ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పద్మశాలి కులస్తులను, చేనేత రంగాన్ని చిన్న చూపు చూసి ఇన్నేళ్లు పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి సర్కార్ పద్మశాలీల అభ్యున్నతికి, చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను కళాకారులుగా గుర్తించి ప్రత్యేక నిధులతో పింఛన్ మంజూరు చేయాలని, మరిన్ని సంక్షేమ పథకాలతో చేనేత రంగాన్ని ఆదుకోవాలని అన్నారు. కార్మికులు అతి తక్కువ కూలికి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారని, చాలీచాలని డబ్బులతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని కార్మికుల పక్షపాతిగా ప్రభుత్వం ఆలోచన చేసి ఆర్థికంగా ఆదుకోవాలన్నారు.

## గణేష్ నగర్ లో ఘనంగా వినాయక నవరాత్రి వేడుకలు



**-ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం**
**గజ్వేల్ సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు గణేష్ నగర్ లో కొట్టాల శ్రీనివాస్,కొట్టాల చిరంజీవి ఆధ్వర్యంలో వినాయక మండపంలో ఐదవ రోజు పూజలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొట్టాల శ్రీనివాస్ ,కొట్టాల చిరంజీవి లు మాట్లాడుతూ నవరాత్రి వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆ విఘ్నేశ్వరున్ని ప్రార్థించి పూజలు చేస్తే సకల కష్టాలు తీరుతాయనిఅన్నారు.అందరికీ ఆ గణనాథుని ఆశీస్సులు ఉండాలని,గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని,ఆదిదేవుడు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతి ఒక్కరూ గణపతి పూజలో పాల్గొని ఆ గణనాథుని సేవలో తరించి నవరాత్రులను విజయవంతం చేయాలని వారు కోరారు.ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరు శ్రీను, భాస్కర్, బాకీ సామి, స్వామి, దూబకుంట గాలయ్య, నగేష్, గడియారం స్వామి చారి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


**-శాంతి యుతంగా కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు**



**గజ్వేల్ సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపం లో బుదవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, గణపతి నవరాత్రి పూజల్లో మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆది దేవుడు గణపతిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని గణపతి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న అందరికి వినాయక అనుగ్రహం ఉ ఒడాలని ఆకాంక్షించారు. అనంతరం యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5 వ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నెలకొల్పిన గణపతి దాదాపు మూడు దశాబ్దాల క్రితం చిన్న వినాయకుడి స్థానం నుండి భారీ గణపతి విగ్రహం ఏర్పాటు చేసి ప్రతి రోజూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శేషం శ్రీనివాసచార్యులు, వెంకటేశ్వర దేవాలయం చైర్మన్ బుక్క రమేష్, పెద్ద ఎత్తున 18 వ వార్డ్ ప్రజలు, భక్తులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాది లేనట్లే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11( మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హైదరాబాద్, స్థానిక సంస్థలు ఎన్నికలు ఈ యేడాది లేనట్లే. ఎన్నికల నిర్వహణకు కీలకమైన బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయడానికి రాష్ట్ర ప్రభు త్వం హైకోర్టును మూడు నెలల సమయం అడిగింది. దీంతో ఈ యేడాది స్థానిక సంస్థల ఎన్నికలు లేనట్లేనని స్పష్టమైంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కావని స్థానిక సంస్థల ఎన్నికలకు ట్రిపుల్ టెస్ట్ ద్వారా బీసీ రిజర్వేషన్లను ఖరారు చేయాలని సుప్రీంకోర్టు గతంలోనే తీర్పు ఇచ్చింది. దీని కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ బాధ్యతను బీసీ కమిషన్‌కే అప్పగించింది. అయితే ఈ కమిషన్ గడువు ముగియడంతో కొత్త కమిషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ సుప్రీంకోర్టు తీర్పుపై అధ్యయనం చేసి, అవగాహనకు వచ్చి తదుపరి కార్యాచరణను ఖరారు చేయాల్సి ఉంది. ఈ తతంగమంతా పూర్తి చేయడానికి కనీసం 3 నెలల సమయం పడుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఇదే విషయాన్ని హైకోర్టుకు తెలిపినట్టు బీసీ సంఘాల నేతలు చెప్తున్నారు. మధ్యలో ఎలాంటి అటంకాలు లేకుండా, వరదలు, విపత్తులు, అనుకొని సంఘటనలు ఏమైనా జరిగితే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉ ఒటుందని అంచనా వేస్తున్నారు. 42 శాతం సాధ్యమయ్యేనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల సమయంలో జూన్‌లోనే స్థానిక సంస్థల ఎన్నికలు అంటూ ప్రకటన చేశారు. అప్పట్లోనే దీనిపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. కేవలం కాంగ్రెస్ క్యాడర్‌లో ఆశలు కల్పించడానికి, వారు ఆ ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయించడం కోసమే అలాంటి ప్రకటనలు చేశారని విశ్లేషకులు అంచనా వేశారు. అదిగో ఎన్నికలు, ఇదిగో ఎన్నికలు అంటూ ప్రకటనలు చేస్తూ, లీకులు ఇచ్చారని పార్టీలు విమర్శించాయి. ఎన్నికల పూర్తి ప్రక్రియను ప్రభుత్వం ఇంతవరకు ప్రారంభించలేదు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం....



**సైదాపూర్ సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**

సైదాపూర్ మండలో బుధవారం రోజు భారతీయ జనతా పార్టీ సైదాపూర్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ రెడ్డి మరియు బాజాపా జిల్లా కార్యదర్శి విరమళ్ళ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో భాజాపా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ఆలోచించే ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని, ఈ దేశం సుభిక్షంగా వుండాలనీ కోరుకునే ప్రతి ఒక్కరూ బీజేపీ పార్టీ నీ బలపరచాలని కోరారు, ఈ కార్యక్రమం లో బీజేపీ సభ్యత్వ కన్వీనర్ లు కూనమళ్ళ మొండయ్య, కంది మల్లారెడ్డి, బీజేపీ నాయకులు జెల్ల మల్లేష్, నెల్లి శ్రీనివాస్, కొలిపాక తిరుపతి, బూత్ అధ్యక్షులు వంగ సాగర్ ఎల్లారెడ్డి, ఐలయ్య కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## SGF బాలికల క్రిడా కారిక్రమాలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 11 మన వార్త ప్రతినిధి**

క్రిడా ప్రాంగణంలో బాలికల క్రిడా పొటిలు అధ్యాపకులు బాను, స్వర్ణ రాణి మండల ప్రభుత్వ స్థాయిలో క్రిడా పొటిలు నిర్వహించారు, ఇ కారిక్రమానికి ముఖ్య అతిధిగా గంబీరావుపెట మండల కాంగ్రెస్ అధ్యక్షులు యుండి హమీద్ ఆహ్వానించారు, ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ క్రిడాల్లో పాల్గొన్నా వారికి బహుమతులను బిసి అదికార ప్రతినిధి పర్శహేన్మండ్లు, మరియు హమీద్ సమకుర్చారు బాలికలు క్రీడల్లో రాణించాలని అలాగే మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదగాలని కోరుకుంటున్నాను ఓడినా గెలుపొందిన ఓటమే గెలుపునకు నాందిగా భావించి ముందుకు పోవాలని విద్యార్థినీ లకు మనో ధైర్యం కలిగేల హమీద్ అన్నారు , గెలుపొందిన వారికి ఇట్టి బహుమతులను ఇవ్వడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి హమీద్ పట్టణ అధ్యక్షుడు పాపాగారి రాజు గౌడ్, తో పాటు సోషల్ మీడియా కన్వీనర్ శంకర్, దెశెట్టి రాజశేఖర్, జంగం రాజులు కొక్కురాజం, ఎడబోయన ప్రభాకర్ లక్కం నాంపల్లి,ఎగదండి మహేష్ పిట్ల లక్ష్మన్, బంగ్లా రాజు గౌడ్, యుండి తాహెర్ గుడికాడి కుమార్, పార్టీ శ్రేణులు మరియు అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మీ భవిష్యత్తు కోసం మంచిగా చదువాలి....



**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 11. (మన వార్త ప్రతినిధి ).**

మీ భవిష్యత్తు కోసం మంచిగా చదువాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో పేద విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో అందిస్తున్న ఎప్సెట్ మరియు నీట్ శిక్షణా తరగతులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఎప్సెట్ మరియు నీట్ శిక్షణ పొందుతున్న విద్యార్థులను శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. లెక్చరర్స్ చెప్పింది విని శిక్షణ పొందుతున్న వారు ఎంచుకున్న మెడికల్ లేదా ఇంజనీరింగ్ లో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్ కు పేరు తేవాలని ఆయన సూచించారు. అందరు కూడా ప్రతి రోజూ తప్పకుండా తరగతులకు హాజరు కావాలని, ఆయన విద్యార్థులకు తెలిపారు. మీకు ఏ ఇబ్బందులూ ఉన్న వెంటనే మా దృష్టికి తీసుకురావాలని , ఆయన చెప్పారు. ఇక్కడ లెక్చరర్స్ మీకోసం ఎంతో శ్రద్ధ తీసుకుని కష్టపడుతున్నారని, వారి కష్టం, మీ శ్రమ కలిసి మంచి ఫలితాలు రావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. లెక్చరర్స్ నిర్వహించే ప్రతి పరిక్షలకు విధిగా విద్యార్థులు పాల్గొనాలని ఆయన చెప్పారు. వచ్చే రెండు సంవత్సరాలు మీ భవిష్యత్తు దృష్ట్యా చదువు పైన శ్రద్ధ తీసుకోవాలి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ భగవంతాచారి, కౌసర్ జాహన్, లెక్చరర్స్ శశికళ, రవి, కవిత, సాదిక్ , నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి , ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ సేవలు అభినందనీయం



**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

దక్షణ కాశీగా పేరుగాంచిన శ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యాన్నదానంతో పాటు వేములవాడ పట్టణంలో ఎవరైనా మరణిస్తే అంతక్రియాల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉచిత భోజనం, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం, అభినదనియమని మారం కుమార్ (4వ వార్డ్ కౌన్సిలర్) అన్నారు, అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి రాజేష్, ట్రస్ట్ సేవ కార్యక్రమాల గురించి వివరించగా ఇట్టి సేవ కార్యక్రమాలకు గాను తమ వంతు సాయంగా అన్నదాన కార్యక్రమంతో పాటు ఇతర సేవా కార్యక్రమాలకు గాను తమ వంతుగా సహయ సహకారాలు అందిస్తామని కుమార్ తెలుపడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి రాజేష్, అన్నారు, అనంతరం అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ట్రస్ట్ సభ్యుల తరపున మారం కుమార్ (4వ వార్డ్ కౌన్సిలర్) హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఈరోజు మాల మహానాడు ఆఫ్ ఇండియా



**గంభీరావుపేట సెప్టెంబర్ 11 మన వార్త ప్రతినిధి**

నర్మల గ్రామ శాఖ అధ్యక్షులు బండి రాజు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం తేది 01.08.2024 ఎస్సీ, ఎస్టీ కులాలను వర్గీకరణ చేయుటకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా %బాజ% వర్గీకరణ పై గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరియు సూచనలను అన్ని రాష్ట్రాలలో మెజారిటీ దళితులు, గిరిజనులు పార్లమెంటు సభ్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ, సమాజ్వాది పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, సమతా సైనిక్ దళ్ వ్యతిరేకిస్తున్నారు. అంతే కాకుండా ఇది పూర్తిగా %బాజ,ూ% లను రాజకీయ అధికారం కు దూరం చేసే ఉద్దేశంతో ఉన్నది. అందువల్లనే ఈ తీర్పు పై దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుచున్నవి. దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గదించేంతవరకు నిద్రపోమని తెలియజేస్తున్నాం మందకృష్ణ ఆటలు సాగవని మాలలపై అనుచిత వాక్యాలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని తెలియజేయడం జరుగుతుంది కాబట్టి సుప్రీంకోర్టు తీర్పు ను పునః పరిశీలించాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గొర్రె కిషోర్ రాగుల మహేందర్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘుగొర్రె రాజశేఖర్ బంటు రాకేష్ దోసల రామచంద్రం దాసరి స్వామి దాసరి సాగర్ ఏడబోయిన రాజలింగం లక్ష్మణ్ దాసరి సతీష్ అంగూరి రాకేష్ అంగూరి పరమేష్ రాగుల అర్జున్ దోసల శ్రీకాంత్ కృష్ణ బోమ్మడి రాజశేఖర్ అంగూరి నరేందర్ ఏడబోయినరాజు ఏడబోయిన రత్నాకర్ ఎడబోయిన హరికృష్ణ గొర్రె రాజేష్ గొర్రె రాజు ఎడబోయిన సాగర్ దాసరి నర్సయ్య ఏడ బోయిన రవి ఏడబోయిన స్వామి దాసరి సురేష్ చింతకింది ప్రభాకర్ దాసరి భరత్ ఎడబోయిన సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల చైతన్య యాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు




**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం కార్యాలయం వేములవాడ నందు జరిగిన కళాకారుల సమావేశంలో కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ సేవా రత్న అవార్డు గ్రహీత యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీన ఆదివారం రోజున జరిగిన తెలంగాణ ఉద్యమకారుల పోరము కళాకారులు కళాకారినీలు ఉద్యమకారులు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కళాభివందనాలు ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ సమావేశంలో పాల్గొన్న కళా సమస్త న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్ సలహాదారులు బోజ్జ కనకయ్య నీలం శ్రీనివాసు కళాకారులు విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ వారాల దేవయ్య కళా సంస్థల గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు సమైక్య సంస్థ అధ్యక్షులు సావన పల్లి శ్రీనివాస్ జిల్లా కారుల విభాగం జిల్లా కో-కన్వీనర్లు కనపర్తి హన్మాండ్లు మనువాడ లక్ష్మీనారాయణ బొడ్డు నారాయణ బుర్రి శంకరయ్య మారుపాక శంకర్ కళాకారులు వెదుర రవి గౌడ్ నిత్య వినీతు గుమ్మడి రాజేశం గౌడ్ అన్నారపు హరీష్ చిలుముల రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు జిల్లా కన్వీర్ వారాల దేవయ్య మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొన్న కళ కారులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వక్ఫ్ అమేండ్మెంట్ పై తప్పుడు ప్రచారం జరుగుతుంది బిజెపి రైతుల పక్షమే




**జహీరాబాద్, సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** చట్టాల సవరణ లో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ అమేండ్మెంట్ చట్టాన్ని తీసుకువచ్చిందని మహబూబ్ నగర్ ఎంపి, జాయింట్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం ఎన్ కన్వెన్షన్ హాల్ లో రైతు హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన వక్ఫ్ భూ బాధిత రైతుల ముఖా ముఖి సమావేశంలో డీకే అరుణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వక్ఫ్ అమెండ్మెంట్ చట్టంపై అనవసర అనుమానాలు పెట్టుకోవద్దని, కొందరు కావాలని వక్ఫ్ అమెండ్మెంట్ చట్టంతో భూములు లక్కుంటారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కుల మతాలకతీతంగా చాలామంది రైతులు, వారి పూర్వీకుల కాలం నుండి సాగు చేస్తున్న భూముల తో ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. వక్ఫ్ భూ బాధిత రైతుల పక్షాన జేపీసీ లో చర్చిస్తానని, పార్లమెంటు సమావేశాల్లో కూడా ప్రస్తావనకు తెస్తానని అరుణ రైతులకు భరోసా ఇచ్చారు. వక్ఫ్ చట్టం రాకముందు నుండి రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల భూమి వక్ఫ్ లో ఉందని అన్నారు. కార్యక్రమంలో రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు పి వెంకటేశ్వర రెడ్డి, రైతు కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రాంచందర్, తదితర రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యోదయ విద్యార్థులకు అవగాహన కల్పించిన షి టీమ్ పోలిసులు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):**
ఎవరైనా తమతో ఎవరైనా సభ్యంగా ప్రవర్తిస్తే విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా వెంటనే 100కు లేదా 1098కు డయల్ చేయాలని షి టీమ్ అధికారులు విద్యార్థులకు సూచించారు. కరీంనగర్ జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ సిఐ ఆధ్వర్యంలో స్థానిక విద్యోదయ విద్యాసంస్థలలో షి టీమ్ అధికారులు బుదవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీమ్ అధికారి శ్రీలత మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా,ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ,సైబర్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, బాల్య వివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఎవరైనా తమతో ఆ సభ్యంగా ప్రవర్తిస్తే విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా వెంటనే 100కు కానీ 1098 కు డయల్ చేయాలని సూచించారు.విద్యార్థులతో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వారికి చట్టపరంగా శిక్షలు విధిస్తామని హెచ్చరించారు. అనంతరం సిఐ రవి మాట్లాడుతూ తెలియని వ్యక్తులు ఎవరైనా తినుబండారాలు ఇస్తే తీసుకోవద్దని అలాంటి వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.తమతో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తమ తల్లిదండ్రులకు,పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని,చదువుపై దృష్టి పెట్టి విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వరగంటి రవి, షి టీమ్ అధికారి శ్రీలత,పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ యెబుషి ఆర్యన్ కౌశిక్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రంగాపూర్ యువకుడు..




**హుజూరాబాద్, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):**
హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఎస్సైగా బుధవారం హైదరాబాదులోని తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ అకాడమీలో ట్రైనింగ్ పూర్తి చేశాడు. ట్రైనింగ్ పూర్తి కావడంతో లక్ష్మణ్ కి అపాయింట్మెంట్ ఆర్డర్ కూడా ఇవ్వడం జరిగింది. వినాయక చవితి బందోబస్తు తర్వాత పోస్టింగ్ ఇస్తారని ఆయన అన్నారు. గతంలో కరీంనగర్ సిరిసిల్లలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన లక్ష్మణ్ కష్టపడి చదివి ఎస్సై గా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్నందున తల్లి అరుణ, బావ బూదారపు కుమారస్వామి తో పాటు ఆయన కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సైగా పదవి చేపట్టడంతో పట్టణంలోని పలువురు అభినందనలు తెలిపారు.

## మద్యం తాగి వాహనాన్ని అడిగితే జైలుకే ట్రాఫిక్ సిఐ మురళి



**గజ్వేల్ సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ వాహనదారులకు ట్రాఫిక్ సీఐ మురళి కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నలిపి ప్రమాదాలకు గురవుతున్నారని దీంతో కుటుంబ సభ్యులు పిల్లలు అనాధాలుగా మారతారని, ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగితే జీవనోపాధి కోల్పోతారని దీని ద్వారా కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాల వేగాన్ని గుర్తించకపోవడంతో ఎదురుగా వెళ్లి ఢీకొట్టడంతో ఎన్నో ప్రమాదాలు జరిగాయని ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ప్యాసింజర్ ను తీసుకు వెళ్ళేటప్పుడు మద్యం తాగి పడితే జైలుకు పంపడం తప్పదని ట్రాఫిక్ సిఐ మురళి హెచ్చరించారు.

## శిథిలావస్థలో అంబేద్కర్ నగర్ అంగన్వాడి కేంద్రం



**-ప్రమాదం జరిగాక స్పందిస్తారా మాదిగ ఐక్యవేదిక**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 11 (మన వార్త ప్రతినిధి )**
అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసన గా, కాలనీవాసులు, పిల్లల తల్లిదండ్రులతో కలిసి మాదిగ ఐక్యవేదిక నాయకులు సుజాత నగర్ గ్రామపంచాయతీ లోని అంబేద్కర్ నగర్లో అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం నాడు సందర్శించారు "అనేక సమస్యలతోకొట్టుమిట్టాడుతున్న భవనాన్ని పరిశీలించారుఈ సందర్భంగా మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ, నాడు 1998లో అంగన్వాడీ కేంద్రాన్ని నిర్మించారని, అది ఇప్పుడు శిథిలావస్థకు చేరిందని, స్లాపు పైకప్పు పెచ్చుకలు విరిగి పడుతున్నాయని, తక్షణం దీనిపై అధికారులు స్పందించాలని కోరారు ,అంగన్వాడికి వచ్చే చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీల కు మరియు సిబ్బందికి ప్రమాదం జరిగే పరిస్థితి ఉన్నందున సెంటర్ ను పక్కకు మార్చి కూలిపోయే స్థితిలో ఉన్న భవనాన్ని నేలమట్టం చేసి నూతన భవనం నిర్మించాలని అన్నారు "అంగనవాడి చుట్టూ నీటి గుంటలో చెత్తాచెదారం నిండి ఉందని, పరిశుభ్రతకు ఆమడ దూరంలో ఈ సెంటర్ ను సాగిస్తున్నారని" త్రాగునీరు చేతి బోరు పంపు పక్కన నీటి గుంట ఏర్పాటు చేయటం మూలంగా ఆ నీరు కలుషితంగా మారిందని "అంగన్వాడి రోడ్డుకి దిగువన ఉన్నందున వర్షం వస్తే చాలు రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు పిల్లలు ఉంటున్న రూములలోకి వచ్చి చేరుతుందని" ఈ సమస్యల వలన తల్లిదండ్రులు వారి పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించడం లేదని " పెచ్చుకలు ఊడిపోతున్న భవనానికి రంగులు వేసి నూతన భవనం వలె చూపించే ఆంతర్యం అధికారులకు ఏంటని ప్రశ్నించారు" చుట్టూ ప్రహరీ లేనందున పశువులు కుక్కలు నివాసం ఉంటున్నాయని" కాలయాపన చేయకుండా తక్షణమే అధికారులు స్పందించి అంగన్వాడి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని " లేనిపక్షంలో పిల్లల తల్లిదండ్రులతో కలిసి ఉద్యమం చేపడుతామని డిమాండ్ చేశారు" ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక సంయుక్త కార్యదర్శి.

# మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యం..



**-విద్యార్థులు సెల్ఫోన్, డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.**
**-మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తాం.**
**-షి టీమ్ అధికారి శ్రీలత, పట్టణ సిఐ వరగంటి రవి.**
**జమ్మికుంట, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):**
మహిళల భద్రతే షి టీమ్ లక్ష్యమని మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారికి అండగా షి టీమ్ అందుబాటులో ఉంటుందని విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో షీ టీం అధికారి శ్రీలత పట్టణ సీఐ వరగంటి రవి విద్యార్థులకు తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల , కాకతీయ మహిళ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, మహిళల పట్ల ఎవరు అసభ్యకరంగా ప్రవర్తించ కూడదని అలా చేస్తే వారికి చట్టంలో కఠినమైన శిక్షలు ఉంటాయని వారు తెలిపారు. మహిళలకు అండగా షి టీం ఎప్పుడూ పనిచేస్తూ ఉంటుందని ఏ సమస్య వచ్చిన స్థానిక పోలీసులకు గాని షీ టీం అధికారులకు సమాచారం అందిస్తే వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. విద్యార్థి దశ నుండే కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకుంటే భవిష్యత్తు బంగారు బాటలో ఉంటుందని మిమ్మల్ని కష్టపడి చదివిస్తున్న మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఇప్పటినుండే కష్టపడి చదువుకోవాలని వారికి సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని డ్రగ్స్ గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అంతేకాకుండా సెల్ఫోన్ కు ఎంత దూరంగా ఉంటే అంత భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. సెల్ఫోన్ వాడకం ద్వారా మంచి ఎంత ఉందో అంతకంటే ఎక్కువగా చెడు ఉంటుందని కాబట్టి సెల్ఫోన్ అవసరాన్ని బట్టి మాత్రమే వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# గత ప్రభుత్వ తప్పిదమే వక్ఫ భూమి సమస్యలు




**జహీరాబాద్, సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** వక్ఫ్ భూమి పేరుతో ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలకు గత ప్రభుత్వమే కారణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి రాంచందర్ అన్నారు. జహీరాబాద్ లో జరిగిన వక్ఫ్ భూ బాధిత రైతుల ముఖా ముఖి సమావేశంలో రాంచందర్ పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్ ద్వారానే రైతుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వక్ఫ్ లో ఉన్న భూముల పరిష్కారానికి రైతుల పక్షాన పలు దఫాలు అధికారుల వద్దకు తిరిగినా పరిష్కారం కాలేదన్నారు. మండల స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు ధరణి పోర్టల్ తో ఉన్న సమస్యలను పరిష్కరించలేక పోయారని, అది రైతులకు శిక్షగా మారిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధరణి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పటి వరకు రైతులను పట్టించుకోవడం లేదని రాంచందర్ ఆరోపించారు.

## కొడకండ్ల స్కూలుకు వెళ్లే పిల్లల సౌకర్యార్థం రాజీవ్ రహదారిపై స్టాపర్స్ ఏర్పాటు చేయడం




**-కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్**
**గజ్వేల్ సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
కొడకండ్ల స్కూలుకు వెళ్లే పిల్లలకు రాజీవ్ రహదారి దాటడానికి ఇబ్బందిగా ఉందని స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు, కొడకండ్ల గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు ఈరోజు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలసి స్కూలుకు వెళ్లే దారిలో రాజీవ్ రహదారిపై రెండు స్టాప్పర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులు మరియు స్కూలుకు వెళ్లే పిల్లలు రోడ్డు దాటేటప్పుడు రెండు వైపులా వాహనాలను గమనిస్తూ రోడ్డు దాటాలని సూచించారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనదారులు వాహనాలు నడిపినచో ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు స్కూల్ పిల్లలు కూడా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనియం



**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పునరుద్ధరించిన పోలీస్ గెస్ట్ హౌస్,మహాలక్ష్మి విధి నుండి కేజీవిబి వరకు ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలు లను జిల్లా ఎస్పీ తో కలసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్.సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చి 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన తోట రాజును అభినందించిన జిల్లా ఎస్పీ, ప్రభుత్వ విప్.పోలీస్ శాఖ ద్వార జిల్లాలో శాంతి భద్రతలను కాపాడుతూనే, యువత ను సన్మార్గంలో నడిపించుటకు ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపడుతు ముందుకు సాగడం అభినందనియం అని,గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఉన్నా పోలీసింగ్ లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ప్రస్తుతం పోలీసు శాఖలో అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానం అందిపుచ్చుకొని నేరాల నియంత్రణలో ముందుకు సాగుతున్నారన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,ఒక్క సీసీ కెమెరా 100 మందికి పోలీస్ లతో సమానమని,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం అన్నారు.దక్షిణకాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయనికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తుల రద్దీ నేపథ్యంలో వారి భద్రత దృష్టిలో ఉంచుకొని వేములవాడ పట్టణంలో మోడ్రన్ పోలీస్ స్టేషన్ మరియు అదనపు సిబ్బంది కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని,అదేవిధంగా వేములవాడ పట్టణ పరిధిలో పెరిన ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ అందుబాటులోకి తీసుకరవడం జరుగుతుందన్నారు.జిల్లా ప్రజలకు సత్వర సేవలు అందించడానికి జిల్లా కేంద్రంలో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయం త్వరలో నే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు.

## రాజన్న దేవాలయ ఏఈఓ అధికారిని సన్మానించిన మన వార్త ప్రతినిధులు...



**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో విధినిర్వహణలో నూతనంగా వచ్చిన గట్టు శ్రావణ్ అధికారిని ఘనంగా సన్మానించిన మన వార్త ప్రతినిధులు. దక్షిణ కాశీగా పేరు పొందిన శ్రీ రాజరాజేశ్వరుని ఆలయానికి నూతన ఏఈఓ గట్టు శ్రావణ్ వచ్చిన అనతి కాలంలోనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకునే చర్యలతో తనదంటూ ముద్ర వేసుకున్నారు. దీనితో స్థానిక ప్రజలు,భక్తులు వారు చేస్తున్నట్టు విధి నిర్వహణను అభినందిస్తున్నారు. అదేవిధంగా మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాపర్ దెబ్బేటి ప్రవీణ్ మరియు జయారపు శ్రీధర్ ఏఈఓ శ్రావణ్ ను ఘనంగా సన్మానం చేసి మన వార్త షీల్డ్ ఇవ్వడం జరిగింది. అనంతరం ఆలయ ఏఈఓ శ్రావణ్ మాట్లాడుతూ ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఏర్పడకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యపై స్పందిస్తున్నానని, అదేవిధంగా రానున్న రోజులలో ఆలయ అభివృద్ధికి తన ఉద్యోగరీత్యా తోడ్పడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న మరో వ్యక్తి అరెస్ట్



-మీడియాలో రిపోర్ట్స్ గా పెట్టిస్తానట్టు అధిక మొత్తంలో డబ్బులు వసూలు...
-అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ప్రభుత్వం ద్వారా వచ్చే డబుల్ బెడ్ రూమ్స్, ఫ్లాట్స్ ఇప్పిస్తా అంటూ మోసాలు...
-వివారలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి...

**వేములవాడ సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.చింతలటాన గ్రామము, కాలానికి చెందిన చొక్కారపు వనజ మల్లయ్య అనే మహిళ గత కొన్ని సంవత్సరాల నుండి తాను ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్నానని వేములవాడ చుట్టూ ప్రక్క గ్రామాలకు చెందిన యువకులను మోసపూరితమైన మాటలు చెప్పి ప్రింట్ %ఆ% ఎలెక్ట్రానిక్ మీడియా నందు రిపోర్టర్లుగా పెట్టిస్తానని, జిల్లాలో తనకు చాలామంది పెద్ద పెద్ద ప్రభుత్వ అధికారులు పరిచయం ఉన్నారని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో తాను ఏది చెబితే అదే ప్రభుత్య అధికారులు చేస్తారని నమ్మించి అక్రిడేషన్ కార్డ్స్ ఇప్పించి ఇట్టి కార్డ్ ద్వారా ప్రభుత్య నుండి వచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇండ్ల ప్లాట్లు మరియు ప్రభుత్వానికి సంబంధించిన అసైన్డ భూములు ఇప్పిస్తానని చెప్పి 2019 సంవత్సరంలో మల్యాల గ్రామానికి చెందిన రొండి చంద్రయ్య వద్ద నుండి దాదాపు 16,00,000/-రూపాయలు తీసుకొని మోసం చేసినది.అదేవిధంగా చందుర్తి మండలం లోని రామన్నపేట గ్రామమునకు చెందిన పేద రైతు ఆరుట్ల ఆది మల్లయ్యకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని తంగళ్ళపల్లి మండలంలోని సారంపెల్లి గ్రామ శివారులో ఇప్పిస్తానని చెప్పి నమ్మించి దాదాపు 10,00,000/-రూపాయలు తీసుకొని చొక్కాల వనిజ మోసం చేసింది.మోసపోయిన బాధితుల పిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితురాలని మరియు నిందితురాలికి సహకరించిన మాల్యాల గ్రామానికి చెందిన పీసరి శ్రీనివాసును అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని వేములవాడ ఏఎస్పీ తెలిపారు.

# ప్లాస్టిక్ వద్దు బట్ట సంచులే ముద్దు..



-పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణపై అవగాహన.

**జమ్మికుంట, సెప్టెంబర్ 11( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సంఘ సభ్యులకు పరిసరాల పరిశుభ్రత, సింగల్ యూస్ ప్లాస్టిక్ పై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుతూ, వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి శుక్ర, మంగళ వారాలలో డ్రై డే నిర్వహించి, మీ ఇంటితో పాటు చుట్టూ పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పించాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంకు ద్వారా అందించే రుణాలతో ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు.కూరగాయలకు, ఇతర సామాగ్రి తీసుకునేటప్పుడు ప్లాస్టిక్ సంచులను, కవర్లను వాడవద్దని, జ్యూట్ బ్యాగ్ లు, బట్ట సంచులు ఉపయోగించాలని అన్నారు.ప్లాస్టిక్ వాడటం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు కలుగుతాయని తెలిపారు.మీతో పాటు ఇంటి చుట్టూ పక్కల వారికీ కూడా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ మంజుల, ఆర్పీలు దేవేంద్ర, కె రజిత, మల్లీశ్వరిలతో పటు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## డీజే బాయ్స్ ఆధ్వర్యంలో వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**రుద్రంగి సెప్టెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి స్వామి)**
గణేష్ నవరాత్రుల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని డీజే బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ఆ గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదన కార్యక్రమన్నీ ప్రారంభించారు.గత 25 సంవత్సరాలుగా ఆ గణనాథుడి విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమలు చేస్తున్నట్టు తెలిపారు. విగ్రహ దాత బొబ్బిలి మధు మరియు అన్నదాన కార్యక్రమనికి సహకరించిన గడ్డం ప్రశాంత్, గడ్డం గౌతం రాజ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ గణనాథుడిని ఆశీస్సులు ప్రజాలందరిపై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు.

# ప్రభుత్వ భూమిలో కోళ్ల ఎరువు...



**శంకరపట్నం,సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ శివారు లోని మూలమలుపు వద్ద ఆముదాలపల్లి వెళ్లే దారిలో కోళ్ల పారం నిర్వహిస్తున్న ఓ వ్యక్తి కోళ్ల ఎరువు కుప్పలు పోస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. డిబిఎం 13 కాలువ పక్కనే ప్రభుత్వ భూమిలో కోళ్ల ఎరువు పోయడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ దారి గుండా వెళ్లే వాహనదారులకు దుర్వాసన వస్తుందని తెలిపారు. వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిలో కోళ్ల ఎరువు పోస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని అక్కడి నుంచి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# భారీ వర్షాల వల్ల కలిగిన నష్ట వివరాలను వెంటనే సమర్పించండి



**హనుమకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులను భారీ వర్షాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ హనుమకొండ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, ఏ ఏ పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్,తదితర అధికారులు పాల్గొన్నారు.

# పోషక ఆహార ప్రదర్శన



**మహబూబ్ నగర్ జిల్లా. కోయిలకొండ .మండలం .సెప్టెంబర్ 11. (మన వార్త ప్రతినిధి )**
ఇబ్రహీంనగర్ గ్రామంలో బుధవారం అంగన్వాడీ 1 మరియు 2 సెంటర్లలో పోషణ మాసం వేడుకలు ఐసిడిఎస్ సూపర్ వైజర్ అంబిక మాట్లాడుతు గర్భిణీ స్త్రీల మహిళలకు పోషకాహార ప్రదర్శన కార్యక్రమాని నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతు మాహిళలు ప్రతినిత్యం చిరు ధాన్యాలు పోషక విలువైన కూరగాయలు .ఆకు కూరలు .గుడ్లు మాంసకృతులు కలిగిన ఆహారం ప్రతినిత్యం తీసుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమానికి ఐసిడిఎస్ బృంధం ప్రధానోపాధ్యాలు నర్సి%శీ%ములు ఉపాధ్యాయ బృంధం గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజా అంగన్వాడీ టీచర్స్ సునందా . విజయలక్ష్మి అంగన్వాడీ కమిటి అద్యక్షులు సుజాత ఆశా వర్కర్లు మరియు బాలింతలు మహిళలు పాల్గొనడం జరిగింది

# మృతుని కుటుంబానికి స్నేహితుల చేయూత...



**శంకరపట్నం,సెప్టెంబర్ 11(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మెహబూబ్ పాషా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తనతో పాటు చదువుకున్న 10వ తరగతి 1993-94 బ్యాచ్ కి చెందిన మిత్రులంతా కలిసి ఒక క్వింటాల్ బియ్యంతో పాటు రూ..28 వేల నగదును ఆర్థిక సహాయంగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే గ్రామానికి చెందిన మరో మిత్రుడు ఎండి సాబీర్ వాళ్ల తల్లి మరణించగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం రూ..5 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేసి మృతుల కుటుంబాలకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తోటి స్నేహితులు పాల్గొన్నారు.

# చల్లా శశిరేఖ మృతి సిపిఐకి తీరని లోటు



**హన్మకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**సిపిఐ సీనియర్ నాయకురాలు, స్టేషన్ ఘన్ పూర్ మండలానికి చెందిన చల్లా శశిరేఖ మృతి సిపిఐకి తీరని లోటు అని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చల్లా శశిరేఖ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారని, ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ చేస్తున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘన్ పూర్ ప్రాంతంలో పార్టీ,ప్రజాసంఘాలలో కీలకంగా పని చేశారని, ముఖ్యంగా మహిళా సమాఖ్య నాయకురాలిగా సుదీర్ఘ కాలం పనిచేశారని గుర్తు చేశారు. చల్లా శశిరేఖ మరణ%శీ% కమ్యూనిస్టు ఉద్యమానికి భారీ నష్టం అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం సిపిఐ మాజీ కార్యదర్శిగా, జిల్లా నాయకురాలిగా చల్లా శశిరేఖ పనిచేశారని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య సంతాపం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మహిళా సమాఖ్య జనగామ జిల్లా నాయకురాలు చల్లా శశిరేఖ మరణ%శీ% పట్ల తెలంగాణ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా చల్లా శశిరేఖ మహిళా సమాఖ్య కు చేసిన సేవలను గుర్తు చేశారు.

## 54 డివిజన్లో మహా కాల్ గణేష్ కమిటీ గణేష్ ఉత్సవాల భాగంలో అన్నదానం



**హన్మకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**హనుమకొండ జిల్లా హనుమాన్ నగర్ డబ్బాలో 54 డివిజన్ మహా కాల్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది మహాకాల్ గణేష్ కమిటీ డివిజన్ భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన లో పాల్గొని విజయవంత చేయడం జరిగింది గణేష్ ఉత్సవ కమిటీ భక్తులకు ఏ లోటు లేకుండా అన్నదానం అన్నంలో చేయడం జరిగింది అలాగే లడ్డు వేలో పాట కూడా జరిగింది.లి

# సత్తుపల్లి పట్టణం శ్రీ మహాగణపతి మందిరాల్లో ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం



**సత్తుపల్లి,సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి)**
సత్తుపల్లి పట్టణం హనుమాన్ నగర్ మరియు ద్వారకాపూర్ కాలనీలలో శ్రీ మహాగణపతి మందిరాల్లో పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం భక్తులతో కలిసి అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాడవాడనా గణనాథుడి మండపాలు ఏర్పాటు చేసుకొని భక్తిశ్రద్ధలతో ఈ నవరాత్రులు గణనాథుడిని పూజించడంతో పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో మహా అన్న ప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కౌన్సిలర్లు సత్తుపల్లి మండల కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# గోపాల్ పూర్ లో మట్టి వినాయకుడు



**హన్మకొండ సెప్టెంబర్ 11(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):**53వ డివిజన్ గోపాల్ పూర్ బృందవాన్ కాలనీ 5 యూత్ ఆధ్వర్యంలో లో గత 8 సంవత్సరాల నుండి మట్టి వినాయకుడికి పూజ లు చేయడం జరుగుతుంది. కాలనీ యూత్ సభ్యులు పర్యావరనం కాపాడుకునే విధంగా మట్టి వినాయకులను పూజించి పూజ చేసుకోవాలని కోరారు.